## ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం

## వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం

## వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్, హైదరాబాద్.

**బులెటిన్ నెం. XXXII/8/2021**

# రాష్ట్ర రైతాంగానికి

# వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

**తేది: 30.01.2021 (శనివారం) నుండి 03.02.2021 (బుధవారం) వరకు**

## గ్రామీణ కృషి మౌసమ్ సేవ పథకం (GKMS Project)

## భారత వాతావరణ శాఖ, న్యూఢిల్లీ.

## గత మూడు రోజుల వాతావరణం:

గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో వాతావరణం ప్రధానంగా పొడిగా ఉంది. పగటి ఉష్ణోగ్రతలు 30-34 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 16-21 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి.

## రాబోవు ఐదు రోజుల వాతావరణం:

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు ఐదు రోజులలో రాష్ట్రంలో వాతావరణం ప్రధానంగా పొడిగా ఉండవచ్చును. పగటి ఉష్ణోగ్రతలు 30-35 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 13-20 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

## వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

- నీటి వసతి గల ప్రాంతాలలో నువ్వులు, పెసర, మినుము, ప్రొద్దుతిరుగుడు మరియు సజ్జ పంటలను విత్తుకోవాలి.

### వరి:

- తెలంగాణా జిల్లాల్లో రాత్రి ఉష్ణోగ్రతలు తక్కువగా నమోదైనట్లైతే వరి నారుమడిలో చలి ప్రభావం తగ్గించి నారు ఎదుగుదలకు
  - పాలిథీన్ షీట్లతో నారుమడిని రాత్రిళ్ళు కప్పి ఉదయం వేళల్లో తీసివేయాలి.
  - ప్రతి రోజు సాయంత్రం నారుమడికి నీరు పెట్టాలి మరియు ఉదయం నీటిని తీసివేయాలి.
  - ఎకరా పొలానికి సరిపడే నారుమడికి 2 కిలోల యూరియా పైపాటుగా నారువిత్తిన 10-15 రోజుల్లో చల్లాలి.
- వరిలో నారుమళ్ళలో కార్బోఫ్యూరాన్ 3 జి గుళికలను 200 చ.మీ. నారు మడికి (5 సెంట్లకు) ఒక కిలో చొప్పున నారు పీకడానికి వారం రోజుల ముందు చల్లుకోవాలి.
- వరి నారుమడిలో జింక్ దాతువు లోపం గమనించడమైనది. కావున 2 గ్రా. జింక్ సల్ఫేట్ మందును లీటరు నీటికి కలిపి 5 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో వరి నారుమళ్ళలో అగ్గి తెగులు సోకుటకు అనుకూలం. తెగులు గమనించినచో నివారణకు ట్రైసైక్లాజోల్ 0.5 గ్రా. లేదా ఐసోప్రొథైయోలిన్ 0.5 మీ.లీ. లేదా కాసుగామైసిన్ 2.5 మీ.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.



వరిలో అగ్గి తెగులు

## మొక్కజొన్న:

- రబి మొక్కజొన్నలో కత్తెర పురుగు ఆశించినట్లుగా గమనించడమైనది. నివారణకు,
  - విషపు ఎర తయారు చేసుకోవడానికి గాను 10 కిలోల వరి తవుడులో 2 కిలోల బెల్లంను కలిపి 2-3 లీ నీటిని చేర్చి సుమారు 12 గంటల పాటు పులియనిచ్చి మరుసటిరోజు 100 గ్రా. థైడికార్బ్ ను కలుపుకొని ఈ మిశ్రమాన్ని చిన్న చిన్న ఉండలుగా చేసి మొక్క సుడులలో వేసుకోవాలి.
  - ఎమమేక్టిన్ బెంజోయేట్ 0.4 గ్రా. లేదా థైమేమిథాక్సాన్ 9.5% + లామ్డసైహలోత్రిన్ 12.6% - 0.5మి.లీ. లేదా క్లోరాన్‌ట్రనిలిప్రోల్ 0.3 మి.లీ. లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.



మొక్కజొన్నలో కత్తెర పురుగు

## వేరుశనగ:

- వేరుశనగలో పొగాకు లద్దె పురుగు గమనించినట్లైతే, నివారణకు 1.0 మి.లీ. నోవాల్యూరాన్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- వేరుశనగలో మొదలు కుళ్ళు తెగులు గమనించినట్లైతే, నివారణకు 2 గ్రా. కార్బండజిమ్ + మ్యాంకోజేబ్ మందును లీటరు నీటికి కలిపి మొక్కల మొదళ్ళు తడిచేలా పోయాలి.
- వేరుశనగలో మొవ్వ కుళ్ళు తెగులు గమనించినట్లైతే, నివారణకు 0.5 గ్రా. థయోమిథాక్సమ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.



వేరుశనగలో పొగాకు లద్దెపురుగు



వేరుశనగలో మొవ్వకుళ్ళు తెగులు

## కూరగాయలు:

- నారుమడి దశలో ఉన్నటువంటి కూరగాయ పంటలలో వేరుకుళ్ళు గమనించడమైనది. నివారణకు 3 మి.లీ. కాపర్ ఆక్సి క్లోరైడ్ మందును లీటరు నీటికి కలిపి వేర్లు తడిచేలా పోయాలి.
- కూరగాయ పంటలలో రసం పీల్చే పురుగులు గమనించినట్లైతే, నివారణకు 2 మి.లీ. డైమిథోయేట్ లేదా 1.5 గ్రా. ఎసిఫేట్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- వంగలో కొమ్మ మరియు కాయతొలుచు పురుగు గమనించడమైనది. నివారణకు,
  - లింగాకర్షక బుట్టలను అమర్చి పురుగు యొక్క ఉధృతిని పర్యవేక్షించుకోవాలి.
  - పురుగు సోకిన కొమ్మలను త్రుంచి నాశనం చేయాలి.
  - 2 మి.లీ. ప్రోఫెనోఫాస్ లేదా 0.4 గ్రా. ఇమమెక్టిన్ బెంజోయేట్ మందును ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

- కూరగాయ పంటలలో పొగాకు లద్దెపురుగు గమనించినట్లైతే, నివారణకు 1.25 మి.లీ. నోవాల్యూరాన్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- మిరపలో సెర్కోస్పోరా ఆకుమచ్చ తెగులు గమనించినట్లైతే, నివారణకు 2 గ్రా. కార్బెండజిమ్ + మాంకోజెబ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- మిరపలో బాక్టీరియా ఆకుమచ్చ తెగుళ్ళు గమనించినట్లైతే, నివారణకు 30 గ్రా. కాపర్ఆక్సిక్లోరైడ్ + 1 గ్రా. ప్లాంటమైసిన్ మందును 10 లీటర్ల నీటికి కలిపి వారం వ్యవధితో రెండుసార్లు పిచికారి చేయాలి.
- మిరపలో తామర పురుగులు గమనించినట్లయితే నివారణకు, 0.3 మి.లీ. స్పైనోసాడ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- క్యాబేజీ మరియు కాలీఫ్లవర్ పంటలలో పెనుబంక గమనించడమైనది. నివారణకు 0.3 మి.లీ. ఇమిడాక్లోప్రిడ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- క్యాబేజీ రెక్కల పురుగు గమనించడమైనది. నివారణకు, 0.3 మి.లీ. స్పినోసాడ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.



మిరపలో సెర్కోస్పోరా ఆకుమచ్చ తెగులు



మిరపలో తామర పురుగుల వల్ల పైముడత

## మామిడి:

- ఇటీవల కురిసిన వర్షాల వలన మామిడిలో తేనె మంచు పురుగు, పిండి నల్లి మరియు పొలుసు పురుగుల ఉదృతి గమనించడమైనది. నివారణకు, 0.3 మి.లీ. ఇమిడాక్లోప్రిడ్ మందును + 2.5 మి.లీ వేపనూనెను లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.



మామిడిలో తేనెమంచు పురుగు

## పశుపోషణ:

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు
    - కోళ్ళలో కొక్కెర తెగులు, గొర్రెలలో చిటుకు, మశూచి వ్యాధి మరియు PPR
    - ఆవులు మరియు గేదేలలో గొంతువాపు వ్యాధి, గొంతు మరియు గాలికుంటు వ్యాధి, సోకుటకు అనుకూలం వీటి నివారణకు, టీకాలు వేయించాలి.

ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి

---

ప్రకటన ప్రధాన శాస్త్రవేత్త, వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం, వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్

ఫోన్. నెం 040-24016901

PROFESSOR JAYASHANKAR TELANGANA STATE AGRICULTURAL UNIVERSITY

Agro Climate Research Centre (ACRC),
Agricultural Research Institute, Rajendranagar, Hyderabad-30.



Bulletin No. XXXII/8/2021


# WEATHER BASED AGROMET ADVISORIES FOR TELANGANA STATE

## FROM DATE: 30.01.2021 (Saturday) TO 03.02.2021 (Wednesday)


Grameen Krishi Mausam Seva (GKMS Project)

INDIA METEOROLOGICAL DEPARTMENT, NEW DELHI.

## Weather details of past 3 days:

During the last three days mainly dry weather prevailed over different parts of the State. The maximum and minimum temperatures ranged between 30-34$^0$C and 16-21$^0$C respectively.

## Forecasted weather for the next 5 days:

As per the forecast received from Meteorological Centre, Hyderabad, mainly dry weather may prevail over different parts of the State during next five days. The maximum and minimum temperatures are likely to range between 30-35$^0$C and 13-20$^0$C respectively.

## Weather based Agromet Advisories

- Take up sowings of Sesamum, Greengram, Blackgram, Sunflower and Bajra under irrigated conditions.

### Rice:

- Prevailing low temperatures may cause cold injury in rice nurseries. To overcome cold injury and for better nursery growth, adopt the following measures.
  - Cover the nursery beds with polythene sheet during night and remove in the morning.
  - Irrigate the nursery bed every day in the evening and let out the water in the morning.
  - Apply 2 kg urea for 200 m2 nursery area at 10-15 days after sowing.
- Apply Carbofuran 3G @ 1 kg/200 sq.m (5 cents) to rice nurseries one week before pulling nursery.
- Prevailing weather conditions are congenial for Zinc deficiency in rice nurseries, to correct spray Zinc Sulphate @ 2 g per liter of water twice at 5 days interval.
- Prevailing weather conditions are congenial for incidence of Blast disease in rice nurseries. Monitor the incidence of the disease and if noticed, spray Tricyclazole @ 0.5 g or Isoprothiolane @ 0.5 ml or Kasugamycin @ 2.5 ml per litre of water.



Blast disease in Rice

## Maize:

- Incidence of Fall Armyworm (*Spodoptera Frugiperda)* is noticed in Rabi Maize crop. To control,
  - Poison baiting with Thiodicarb (mix 10kg rice bran + 2 kg jiggery + 2-3 liters of water; keep the mixture for 24 hours to ferment and add 100 g Thiodicarb just half an hour before the application in the field). The bait application should be done into the whorl of the plant.
  - Spray Emamectin benzoate @ 0.4 g/liter (@80g/acre) or Chlorantriniliprole @ 0.3 ml (@60ml/acre) per liter of water into the whorl of the plant.



Fall Army Worm in Maize

## Groundnut:

- Incidence of Spodoptera is noticed in groundnut. To control, spray Novaluron @ 1.0 ml per liter of water.
- Incidence of Collar rot disease in groundnut is noticed. To control, soil drenching near infected plants with Carbendazim + Mancozeb @ 2 g per liter of water.
- Incidence of Bud Necrosis disease in groundnut is noticed. To control, spray Thiamethoxam @ 5 g per liter of water.



Spodoptera in Groundnut



Bud Necrosis in groundnut

## Vegetables:

- Incidence of Damping off disease is noticed in vegetable nurseries. To control soil drench with Copper-oxy-chloride @ 3 ml per liter of water.
- If the incidence of sucking pests is noticed. To control, spray Dimethoate @ 2 ml or Acephate @ 1.5 g per litre of water.
- Incidence of Shoot and Fruit Borer is noticed in Brinjal. To control,
  - Installation of pheromone traps to monitor the fruit and shoot borer
  - Clip the infested shoots and destroy
  - Spray Profenophos @ 2 ml or Emamectin Benzoate @ 0.4g per liter of water
- If the incidence of Spodoptera is noticed in vegetable crops. To control, spray Novaluron @ 1.25 ml per liter of water.
- Prevailing weather conditions are congenial for the incidence of Cercospora leaf spot disease in Chillies. To control, spray Carbendazim+Mancozeb @ 0.3 ml per liter of water.
- Prevailing weather conditions are congenial for the incidence of bacterial leaf spot disease in Chillies. To control, spray Copper-Oxy-Chloride @ 30 g + Plantomycin @ 1 g in 10 liters of water twice in weekly interval.
- If incidence of thrips is noticed in Chillies, to control spray Spinosad @ 0.3 ml per liter of water.

- Incidence of Aphids noticed in Cabbage and Cauliflower. To control, spray Imidachloprid @ 0.3 ml per liter of water.
- Incidence of Diamond Back Moth is noticed in Cabbage. To control, spray Spinosad @ 0.3 ml per liter of water.



Cercospora leaf spot in Chillies



Upward leaf curling due to Thrips in Chillies

## Mango:

- Incidence of Hoppers, Mealy Bugs and Scale Insects are noticed in Mango due to recent rains. To control, spray Imidachloprid @ 0.3 ml + Neem oil @ 2.5 ml per liter of water.





Mango Hoppers

## Livestock:

- Prevailing weather conditions are congenial for the occurrence of
  - Ranikhet disease in poultry, ET, sheep pox and PPR in Sheep
  - Hemorrhagic Septicemia, Foot and mouth disease in cattle and Buffaloes. To prevent the diseases, vaccinate the animals.

**Principal Scientist (Agro) & Head**
**Agro Climate Research Centre (ACRC),**
**PJTSAU, Rajendranagar, Hyd-30.**